**Visakhapatnam Date: 06.11.2024**

## పత్రికా ప్రకటన

విషయం: **విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు మరియు ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చెయ్యాలని వినతి.**

**రాష్ట్ర ప్రజలపై 14000 కోట్ల రూపాయలకు పైగా ట్రూ అప్ ఛార్జీలు, ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు బాదడానికి రంగం సిద్ధం అయింది. 2022-23 సంవత్సరానికి 6072 కోట్ల రూపాయల ట్రూ అప్ ఛార్జీలు వసూలు చెయ్యమని APERC ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్మెంట్ (FPPCA) కోసం 8126 కోట్ల రూపాయలు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కమ్ లు APERC కి మరల ప్రతిపాదనలు పంపించారు. ఇంతకు ముందు నుండే ఒక FPPCA నెలనెలా విద్యుత్ బిల్లులో వసూలు జరుగుతూనే ఉంది. ఇప్పుడు మరో రెండు ఛార్జీలు బిల్లులో కలుస్తాయి. ఇలా విద్యుత్ ఛార్జీలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. వీటికి అంతం ఉందా అసలు ? ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు తో ప్రతినెలా విద్యుత్ బిల్లు హనుమంతుడి తోక లాగా పెరిగి పోతూనే ఉంది. జరిగి పోయిన సంవత్సరాలకి ఛార్జీలు చెల్లించేశాము. కానీ పంపిణీ సంస్థలు చేసే అవకతవకలకు, ప్రైవేటు జనరేషన్ కంపెనీలకు లాభాలు పెంచడానికి అధిక రేట్లలో కొన్న విద్యుత్ కి, ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీలు రాబట్టకపోవడం వలన వచ్చే లోటుపాట్లకి, లీకేజీ ల వలన వచ్చే నష్టాలకు వినియోగదారులను ఇలా వేధించడం అన్యాయం.**

**తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల వేళ NDA నాయకత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ట్రూ అప్ ఛార్జీలు మరియు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయించడానికి తగు చర్యలు తీసుకోవాలని గౌ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఈ విషయంలో తగిన విధంగా జోక్యం చేసుకుని సమస్యను ప్రజా దృష్టి తో పరిష్కారం చేయాలని గౌ. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేస్తూ వార్వా నివాస్ గా వినతి పత్రాలను పంపించాము.**

**Appeal for abolition of True up charges and fuel cost adjustment charges**

The scenario has been set to levy electricity true up charges and fuel power purchase cost adjustment charges to the tune of Rs 14000 crores on the people of AP. APERC has already given clearance for recovery of true up charges of Rs 6072 crores pertaining to the year 2022-23. Now the Discom companies have sent to the APERC another proposal for recovery of Fuel and Power Purchase Cost Adjustment (FPPCA) charges pertaining to the year 2023-24. Already some amount is regularly being charged as FPPCA charges through our monthly bills. Now two more charges will be included in our monthly bills. This will be highly burdensome on the people. Is there any ending to such unjust recoveries? Our monthly consumption charges are very little compared to the additional charges of true up charges and fuel adjustment charges. The people are subjected to lots of harassment due to the additional charges made because of management deficiencies,

more rates paid to the private power generation companies than anticipated, for power leakages and for non-reimbursement for the subsidies by the government.

Our NDA government gave an assurance to the people at the time of elections that they would not hike the power charges if they were elected.

Hence VARWA NIVAS have sent appeals to the Honourable Chief Minister and the Honourable Dy Chief Minister to intervene into the issue and abolish the true up charges and fuel adjustment charges and relieve the people of the heavy burdens.

## విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు రద్దు చెయ్యాలి

**-వార్వా, నివాస్ విజ్ఞప్తి**

**ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ :** రాష్ట్ర ప్రజలపై రూ.14 వేల కోట్లకుపైగా ట్రూఅప్ ఛార్జీలు, ఫ్యూయల్ సర్దుబాటు ఛార్జీలు బాధడం సరికాదని, వీటిని రద్దు చేయాలని వార్వా ప్రధాన కార్యదర్శి బి.బి.గణేష్, నివాస్ ప్రధాన కార్యదర్శి పిట్టా నారాయణమూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 2022-23 సంవత్సరానికి రూ.6072 కోట్లు ట్రూ అప్ ఛార్జీలు వసూలు చెయ్యాలని ఎపిఇఆర్‌సి ఉత్తర్వులు జారీ చేసిందని, 2023-24 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) కోసం రూ.8126 కోట్లు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కమ్‌లు ఎపిఇఆర్‌సికి మరలా ప్రతిపాదనలు పంపించాయని తెలిపారు. ఇంతకు ముందు నుంచే ఒక ఎఫ్ పిపిసిఎ నెల నెలా విద్యుత్ బిల్లులో వసూలు జరుగుతూనే ఉందని, ఇప్పుడు మరో రెండు ఛార్జీలు బిల్లులో కలుస్తాయని తెలిపారు. ఇలా విద్యుత్ ఛార్జీలు ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వీటికి అంతం ఉందా అని ప్రశ్నించారు. జరిగి పోయిన సంవత్సరాలకి ఛార్జీలు చెల్లించేశామని, కానీ పంపిణీ సంస్థలు చేసే అవకతవకలకు, ప్రైవేటు జనరేషన్ కంపెనీలకు లాభాలు పెంచడానికి అధిక రేట్లలో కొన్న విద్యుత్‌కు, ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీలు రాబట్టకపోవడం వల్ల వచ్చే లోటుపాట్లకు, లీకేజీల వల్ల వచ్చే నష్టాలకు వినియోగదారులను ఇలా వేధించడం అన్యాయం అని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ఎన్నికల వేళ ఎన్‌డిఎ నాయకత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతి పత్రాలను పంపించామని తెలిపారు.

Scanned with CamScanner

# Resident associations urge govt. to roll back levy of true-up charge

## Announcement to levy additional charges is surprising, given NDA govt.'s pre-poll assurance that electricity rates would not be hiked, say leaders


**The Hindu Bureau**
VISAKHAPATNAM

Two different associations – Visakhapatnam Apartment Residents' Welfare Association (VARWA) and Greater Visakha Resident Colony Associations' Federation (NIVAS) – on Wednesday urged the State government to revoke its decision to levy True-up and fuel power purchase charges from electricity consumers.

The State government's decision would result in a steep financial burden on the people of the State, who will be forced to pay a total of ₹14,000 crore, said the association leaders Pitta Narayana Murthy (NIVAS) and B.B. Ganesh (VARWA) in a press release.

The AP Electricity Regulatory Commission (APERC) has already given its clearance for the recovery of true-up charges of ₹6,072 crore pertaining to the year 2022-23. Now, the Discoms have sent another proposal to the APERC for recovery of Fuel and Power Purchase Cost Adjustment (FPPCA) charges pertaining to the year 2023-24.

Some amount is already being charged under FPPCA through monthly bills. Now, two more charges will be included in our monthly bills. This will be highly burdensome on the people. The monthly consumption charges are quite low compared to the additional true-up charges and fuel adjustment charges. People are being subjected to harassment, the press release said, recalling that the announcement to levy the additional charges is surprising given the NDA government's pre-poll assurance that power charges would not be hiked.



The State government's decision is expected to result in higher electricity bills for the people of the State, who will pay a total of ₹14,000 crore. REPRESENTATIONAL PHOTO

CS Scanned with CamScanner